నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం ఏప్రిల్ 10, 2025 www.navatelangana.com

ఫిర్యాదుపై డీపీవో విచారణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి


విచారణ చేపట్టిన డీపీవో

నిజామాబాద్ జిల్లా పంచాయతీ అధికారి డి శ్రీనివాస్‌రావు బుధవారం డిచ్‌పల్లి మండలంలోని నడిపల్లి గ్రామంలో రోడ్డుపై కల్వర్టు నిర్మాణంపై ప్రజావాణి ఫిర్యాదుపై విచారణ చేశారు. అనంతరం నడిపల్లి జీపీని సందర్శించి తనిఖీ చేశారు. నడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది, ఎంపిఓ శ్రీనివాస్‌గౌడ్, జూనియర్ అసిస్టెంట్ రజత్ కుమార్ పంచాయతీ అధికారికి శాలువాతో సన్మానించారు. పంచాయతీ పరిధిలో గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు సంతోష్, రాము, శ్యాం సన్ తోపాటు తదితరులు ఉన్నారు.

తూకంలో తప్పిదాలకు పాల్పొడొద్దు

నవతెలంగాణ-భీంగల్ రూరల్



మండలంలోని గోన్‌గొప్పుల, బడా భీంగల్ గ్రామాల్లో ప్రారంభించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పరిశీలించారు. రైతుల ధాన్యం తూకం విషయంలో ఎలాంటి తప్పిదాలకు పాల్పడవద్దని సెంటర్ ఇన్చార్జిలకు ఆదేశించారు. తూకం చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేర్చాలని, మిల్లుల వద్ద ధాన్యం బస్తాలను వెంటనే అన్‌లోడ్ చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో సదుపాయాలను పరిశీలించారు. రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని నిర్ణీత పరిమాణంలోనే ధాన్యం తూకం వేయాలని, ఎలాంటి తప్పిదాలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.


తాళ్లరాంపూర్‌లో గౌడ కులస్తులను కలిసి మాట్లాడుతున్న కేజీకేఎస్ నాయకులు

వీడీసీలు.. ప్రజాస్వామానికి విరుద్ధం

- తాళ్ల రాంపూర్‌లో గౌడ సంఘ సభ్యుల బహిష్కరణ అమానుషం
- కేజీకేఎస్ రాష్ట్ర నాయకులు పెద్ది వెంకట్ రాములు, రమేష్ గౌడ్

నవతెలంగాణ-ఏర్గట్ల

ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ)లు ఉన్నాయని కేజీకేఎస్ రాష్ట్ర నాయకులు పెద్ది వెంకట్ రాములు, రమేష్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో గౌడ సంఘ సభ్యుల బహిష్కరణ ఆటవిక చర్య అని మండి పడ్డారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా పని చేస్తున్న వీడీసీల ఆగడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం తాళ్లరాంపూర్‌లో గౌడ సంఘం సభ్యులను కలిసి మాట్లాడారు. గ్రామంలో వారిపై వీడీసీ విధించిన ఆంక్షలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ గౌడ సంఘ మహిళలను వీడీసీ సభ్యులు కుంకు మార్చనలో పాల్గొన నీయకుండా చేయడం సరికాదని, రాజ్యాంగానికి విరుద్ధంగా గ్రామకమిటీలు సమాంతర ప్రభుత్వ పాలన చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో కల్లు గీసుకునే వారు, చిన్నా చితక వ్యాపారాలు చేసుకునే వారు గ్రామకమిటీలకు ఎందుకు డబ్బులు కట్టాలి..? ప్రభుత్వానికి పన్నులు కడుతున్నాం కదా అవి సరిపోదా అని ప్రశ్నించారు. గౌడ కులస్తులకు బహిష్కరిం చిన వీడీసీ సభ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు గౌడ సంఘ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కోయేడి నర్సింహులు గౌడ్, శ్రీరామ్ గౌడ్, శేఖర్ గౌడ్, తాళ్ళ రాంపూర్ గౌడ సంఘ సభ్యులు ఉన్నారు.

వివరాలు మెయిన్‌లో..

ముడిచమురు ధరలు తగ్గినా..
పెట్రో, గ్యాస్ ధరల పెంపు దారుణం

- పెంచిన ధరలు తగ్గించాలి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్


కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెంపును నిరసిస్తూ సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ధర్నాచౌక్‌లో బుధవారం ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాలుగా అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ ప్రభుత్వం పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించకుండా పెంచడం.. ప్రజలపై భారాలు మోపడమే అని అన్నారు. సాధారణంగా అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగితే ఇక్కడ ధరలు పెంచాల్సి ఉండగా.. అందుకు విరుద్ధంగా అక్కడ తగ్గినా.. ఇక్కడ మాత్రం కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను సిలిండర్‌కు 50 రూపాయల చొప్పున పెంచటం వల్ల రాష్ట్రంలో 91 లక్షల కుటుంబాల పైన అదనపు భారం పడుతున్నట్టు తెలపారు.

దీంతో పాటు పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రెండు రూపాయలు పెంచడం వలన సాధారణ మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని అన్నారు. గతంలో ఇదే బిజెపి నాయకులు.. ధరలు పెరిగిన సమయంలో అధికారంలో ఉన్న పార్టీపై తీవ్ర విమర్శలు చేయడమే కాకుండా పెద్దఎత్తున పోరాటాలు చేశారని, కానీ బీజేపీ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల్లో 400 ఉన్న గ్యాస్ సిలెండర్ ధరను ప్రస్తుతం 1100 వరకు పెంచారని అన్నారు. అదేవిధంగా పెట్రోల్ డీజిల్ పైన అధిక శాతం పన్నులను వసూలు చేయటం కాకుండా ఇప్పుడు ప్రతి లీటర్‌కు రెండు రూపాయలు చొప్పున ఎక్సైజ్ పన్నును పెంచడం మూలంగా 32 వేల కోట్ల రూపాయలు ప్రజల నుండి వసూలు చేయాలని నిర్ణయించడం పూర్తిగా ప్రజా వ్యతిరేకమైందని అన్నారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి సాధారణ మధ్యతరగతి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతూ తమ జీవన ప్రమాణాల్ని కోల్పోతున్నారని ఇప్పుడు ధరలు పెంచడం మూలంగా ప్రజలకు నిత్యవసర సరుకుల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఒకవైపు ఉపాధి అవకాశాలు తగ్గి పేదరికం పెరుగుతా ఉంటే ధరలను పెంచడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తంచ చేశారు. దీని మూలంగా కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరుస్తుంది తప్ప ప్రజలకు ఉపయోగం లేదని తమ ఆదాయాలను పెంచుకోవడం కొరకు ప్రభుత్వాలు పెట్టుబడుదారుల వద్ద కార్పొరేట్ కంపెనీల పైన పన్నులు వేసి తమ ఆదాయాలను పెంచుకోవచ్చని కానీ నేటి ప్రభుత్వం పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలకు గత పది సంవత్సరాల కాలంలో 16 లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని లూటీ చేసి వారి రుణాలను మాఫీ చేశారని ఆయన విమర్శించారు. వెంటనే పెంచిన వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయాలని లేనియెడల బిజెపి ప్రభుత్వం వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. అంతకుముందు ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు విగ్నేష్, నగర కార్యదర్శి సుజాత, నగర కార్యదర్శివర్గ సభ్యులు కటారి రాములు, నాయకులు అనిత, ఉద్ధవ్, దినేష్, రాజు, అబ్దుల్, రఫీక్, విట్టల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకాలకు కాలువలకు ఎస్సారెస్పీ నీటి నిలిపివేత

- కాకతీయ, సరస్వతి కాలువలకు మూడు రోజులు కొనసాగనున్న నీటి సరఫరా
- ప్రస్తుతం ప్రాజెక్టులో నిలకడగా 12.5 టీఎంసిల నీరు

నవతెలంగాణ-మెండోరా


కాకతీయ కాలువకు కొనసాగుతున్న నీటి విడుదల

రాష్ట్ర నీటి పారుదల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాకతీయ ప్రధాన కాలువ జోన్-2 సరస్వతి కాలువ ఆయకట్టుకు మరో మూడు రోజులు సాగునీటి విడుదల కొనసాగుతుందని ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీర్ టి.శ్రీనివాసరావు గుప్తా బుధవారం తెలిపారు. మిగతా అన్ని కాలువలకు, లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థలకు బుధవారం నుంచి సాగునీటిని నిలిపి వేసినట్లుగా వెల్లడించారు. కాకతీయ సరస్వతి కాలువలకు ప్రస్తుతం సాగునీరు అందిస్తుండగా రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. సాగునీటి వినియోగం తర్వాత ప్రాజెక్ట్‌లో మిగిలే నీటిని నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల తాగునీరు కోసం వినియోగించుకునే విధంగా ఆయకట్టు రైతులు అందరూ సహకరించాలని కోరారు. కాకతీయ కాలువలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందువల్ల, కాలువ దరిదాపుల్లోకి సామాన్య ప్రజలు ఎవరు కాలువల పరివాహ ప్రాంతాలకు రాకూడదని, అనవసరంగా కాల్వల ప్రాంతానికి వచ్చి ప్రమాదానికి గురికావద్దని విజ్ఞప్తి చేశారు.

గత సంవత్సరం ఈనాటికీ ప్రాజెక్టులో 9.7 టీఎంసీల నీరు నిలకడగా ఉండగా ప్రస్తుతం ప్రాజెక్టులో ఈ సంవత్సరం 12.5 టిఎంసిల నీరు నిలకడగా ఉందని సాగునీటిని నిలిపివేసిన తర్వాత నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు జగిత్యాల జిల్లాకు సాగునీటిని అందిస్తామని ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు.

వీడీసీల ఆగడాలపై ఇక ఉపేక్షించేది లేదు



- చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే ఉక్కుపాదంతో అణచివేస్తాం
- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య హెచ్చరిక
- వీడీసీలు వేధిస్తే ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచన

నవతెలంగాణ-కంఠేశ్వర్



వీడీసీ అక్రమ కార్యకలాపాలపై ఇకపై ఉక్కుపాదంతో అనుచివేస్తామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఏర్పడిన కమిటీలు గ్రామంలోని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ మాట వినని వారిని బహిష్కరిస్తూ చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడుతున్నాయని, ఇకపై ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. '15 ఏండ్ల క్రితం.. గ్రామాల అభివృద్ధి కోసం కమిటీలు ఏర్పాటు చేసుకున్నారని, గ్రామాలలో గ్రామాభివృద్ధి అవసరాలకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు పొందకుండా తమ అవసరాలను తీర్చుకోవడం కోసం గ్రామాభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసుకున్నారు. కాలక్రమేణ ఈ గ్రామాభివృద్ధి కమిటీ పేరుతో అభివృద్ధి కార్యక్రమాలను కాకుండా గ్రామాలలో జరిగే సివిల్ తగాదాలు, భూ తగాదాలు, వివాహ సంబంధ తగాదాలు అన్నదమ్ముల తగాదాలు, భార్యభర్తల తగాదాలలో వారిని పిలిపించి, అట్టి పంచాయితీలలో వారు చెప్పింది వినకుంటే దండుగ వేస్తున్నారు. చట్టం చేయవలసిన పనిని వారి చేతులోనికి తీసుకొని.. బాధితులను పోలీస్ స్టేషన్‌కు, న్యాయ స్థానాన్ని ఆశ్రయించకుండా గ్రామ ప్రజలను తాము చెప్పినవిధంగా వినాలని ఎవ్వరూకూడా పోలీస్ స్టేషన్, న్యాయస్థానాన్ని ఆశ్రయించరాదని లేనియెడల తమ మాట వినని వారిని ఆ గ్రామం నుండి వెలివేస్తామని భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. గ్రామంలో డబ్బులు వసూలు చేయడానికి గ్రామాభివృద్ధి కమిటీ పేరుతో బెల్టుషాపులు, కూల్ డ్రింక్ షాపులు, కిరాణ షాపు ఆఖరికి కోడిగుడ్డు ధరపై యాక్షన్ (వేలం వేయడం) వేయడంలో ఎవరు ఎక్కువ ధర చెల్లిస్తారో ఆ వ్యక్తి మాత్రమే ఆ గ్రామంలో ఆ వస్తువులను అమ్మేటట్లు నియమంగా పెట్టి డబ్బులు వసూళ్ళు చేస్తున్నారు. ఆ గ్రామంలో ఎప్పుడైన పంచాయితీలు నిర్వహించినప్పుడు ఇరువర్గాల నుండి డబ్బులు వసూళ్ల చేసి పంచాయితీలను నిర్వహిస్తారు. అట్టి డబ్బును విచ్చలవిడిగా ఖర్చుచేస్తారు. అందుకే గ్రామాభివృద్ధి కమిటీ నిర్వహించే కార్యకలాపాలు పూర్తిగా చట్టవ్యతిరేకం. భాతర దేశంలో గల ఏ వ్యక్తి అయిన భారత ప్రభుత్వం చట్టాలను గౌరవించి ఆ చట్టాలకు లోబడే తమ కార్యకలాపాలు నిర్వహించాలి. ఎవ్వరికైన ఎలాంటి సమస్యలు వచ్చినా.. సంబంధిత శాఖలను సంప్రదించి ఆ శాఖ నుండి సహాయసహకారాలు పొందాలి. కాని గ్రామాభివృద్ధి కమిటి వారు వాళ్ల చెప్పిందే శాసనం అని, చట్టం అని చెప్పి ప్రజలను భయబ్రాంతులకు గురిచేసి తప్పుద్రోవ పట్టిస్తున్నారు. ఎవ్వరికైనా ఈ గ్రామాభివృద్ధి కమిటీల వలన ఎలాంటి ఇబ్బందుల వచ్చినా వారు తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ అధికారిని సంప్రదించాలి. కావున భవిష్యత్తులో ఎవ్వరయిని ఇలాంటి బహిష్కరణలు చేసినట్లయితే వారిపై చట్టరిత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఎవ్వరిని కూడా ఉపేక్షించేది లేదని' హెచ్చరించారు.

బస్సు కోసం రోడ్డెక్కిన మహిళలు

- 2 గంటల పాటు రాస్తారోకో.. పట్టించుకోని అధికారులు


రోడ్డుపై బైటాయించి రాస్తారోకో చేపట్టిన గ్రామస్తులు

నవతెలంగాణ-రామారెడ్డి

గ్రామానికి ఆర్టీసీ బస్సు ట్రిప్పులు తగ్గించడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని గ్రామ మహిళలు బస్సు కోసం రోడ్డెక్కారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట మర్రివద్ద గ్రామ మహిళా సంఘం, వీడీసీ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. గ్రామానికి పూర్తిస్థాయిలో ఆర్టీసీ బస్సులు నడపాలని సుమారు 2 గంటల పాటు ధర్నా నిర్వహించారు. ధర్నాతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. గ్రామానికి గతంలో ఆర్టీసీ ద్వారా బస్సులు 8 ట్రిప్పులు తిరిగేవని, కానీ ప్రస్తుతం టార్గెట్ రావటం లేదన్న సాకుతో యజమాన్యం పొద్దున, సాయంత్రం మాత్రమే బస్సులు నడుపుతోందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామ ప్రజలు, ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామానికి పూర్తిస్థాయిలో బస్సులు నడిపించా లని కోరారు. గ్రామస్తుల ఆందోళన సమాచారంతో ఎస్సై నరేష్ అక్కడికి చేరుకొని వారిని సముదాయించారు. ఆర్టీసీ డిఎంతో మాట్లాడి ధర్నా విరమింప చేశారు. గ్రామస్తులు కామారెడ్డి వెళ్లి ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

కులాల కుళ్లును కడిగేద్దాం

- టీయూతో సెమినార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి


మాట్లాడుతున్న రిజిస్ట్రార్ ప్రొ యాదగిరి

తెలంగాణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'అంబేద్కర్ జీవితం నేటి యువతకు ఆదర్శం' అనే అంశంపై నిర్వహించిన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులంతా అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అంతేకాకుండా సమాజం పట్ల మక్కువ కలిగి ఉండాలని సమాజంలో నెలకొన్న సమస్యల పట్ల బాధ్యతాయుతంగా ఉండి పోరాటం చేయాలని సూచించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న తెలంగాణ ప్రాంత సామాజిక సామరస్యా కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ బాల్యం నుండి ఉద్యోగం చేసేంత వరకు కుల వివక్షతను ఎదుర్కున్న అంబేద్కర్ వాటిని నిర్మూలించడానికి చివరి అంకం వారకు పోరాడారని వివరించారు. ఏళ్లుగా వస్తున్న అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమం చేశాడని, 1927లో మొదటగా మహద్ చెరువు ఉద్యమం చేశాడని వీరితోపాటు అనేక కులాల వారు వీరికి మద్దతుగా నిలిచారన్నారు. అంతే కాకుండా 1931లో నాసిక్ కాలరం మందిర్ ప్రవేశానికి సత్యాగ్రహం చేశారని తన జీవిత పర్యంతరం ఈ అంటరాని తననికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. అంబేద్కర్ స్వయంగా అంటరానితనాన్ని అనుభవించాడు కానీ సమాజం పట్ల అసూయ భావాన్ని పెంచుకోకుండా సమాజంలో నెలకొన్న ఈ సమస్యను రూపుమాపడం కోసం భవిష్యత్ తరాలకు ఇబ్బంది రావద్దని భావించి దేశ పౌరులందరికీ ఒకే రాజ్యాంగం ఉండాలని వారు రాజ్యాంగ రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ హిందూమతానికి వ్యతిరేకం కాదని కేవలం హిందూమతంలో ఉన్నటువంటి ఈ సామాజిక వివక్షత పట్ల విసుగు చెంది ఎందరు ఎన్ని రకాలుగా మభ్యపెట్టిన వాటికి లొంగకుండా సామరస్యానికి బోధించే బౌద్ధ మతాన్ని స్వీకరించి గౌతమ బుద్ధుని మార్గంలో నడిచారని వివరించారు. అంబేద్కర్ జాతివాదానికి మద్దతుగా దేశం సర్వభౌమాధికారంగా ఉండాలంటే అందరికీ ఒకే చట్టం ఉండాలని భావించి 370 ఆర్టికల్‌కు వ్యతిరేకంగా మద్దతు తెలిపారు. అంతేకాకుండా దేశ అఖండతను కాపాడడం కోసం కేంద్ర ప్రభుత్వానికి బలమైన అధికారం ఉండాలని వారు భావించారన్నారు. కానీ కొందరు అంబేద్కర్‌ను ఒక కులానికి పరిమితం చేసే ప్రయత్నం చేస్తున్నారని, అంబేద్కర్ అందరివాడన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ మామిడాల, కమిటీ అధ్యక్షుడు పృథ్వీ, నరేందర్, అశోక్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్‌శాఖలో అంతాగోప్యమే

- కల్తీకల్లు దారులకు మద్దతు?
- కేసు నిర్వీర్యం చేసేందుకు పైరవీలు
- బాన్సువాడలో హడావుడి చేస్తున్న ఎక్సైజ్ శాఖ

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)


బాన్సువాడలో ఎక్సైజ్ కార్యాలయం

కామారెడ్డి జిల్లాలోనే సంచలం సృష్టించిన కల్తీకల్లు కేసును నిర్వీర్యం చేసేందుకై పైరవీలు జోరుగా సాగుతున్నాయని సమాచారం. బాన్సువాడ ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో అంతాగోప్యంగా పనులు సాగుతున్నాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గత మూడు రోజులుగా కామారెడ్డి, నిజామాబాద్, బాన్సువాడ ఎక్సైజ్‌శాఖ అధికారులు బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల్లో హడావుడి చేస్తున్నారు. నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలో ఓ కల్లు డిపో నుంచి సరఫరా అయినా కల్తీకల్లుతో 65 మంది అస్వస్థతకు కారకులైన వారిని రక్షించేందుకు ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న కొందరు ఉన్నతాధి కారాలు పైరవీలు చేస్తున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.

సోమ, మంగళవారం రెండు రోజులుగా పలువురు బాధితులు కల్తీకల్లుకి గురై ఆసుపత్రికి పాలవుతున్నారు. సోమవారం 35 మంది ఆసుపత్రిలో చేరగా మంగళవారం మరో 30 మందికి పైగా కల్తీ కల్లుకు గురై ఆస్పత్రి పాలయ్యారు. ఇందులో కొందరి పరిస్థితి విషమించడంతో జిల్లా ఆస్పత్రికి హైదరాబాద్‌కు తరలించిన విషయం తెలిసిందే. నాలుగు గ్రామాల బాధితులను వైద్య అధికారులను, రెవెన్యూ శాఖను, పోలీస్‌శాఖను, ఎక్సైజ్ శాఖ అధికారులను పరుగులు పెట్టించిన కల్తీకల్లు వ్యవహారం చివరకు కొండను తవ్వి ఎలకను పట్టినట్లు ఎక్సైజ్ శాఖ వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. 18 మందిపై కేసులు నమోదు చేసి దుర్కి కల్లు దుకాణం సీజ్ చేసినట్లు ప్రచారం సాగుతుంది. కల్తీకల్లు విక్రయించి ఎందరో అమాయక ప్రజల ప్రాణా లతో చెలగాటమాడిన ముస్తే దారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలపడం లేదు. వారిపై ఎలాంటి కేసులు నమోదు చేశారో చెప్పడం లేదు. కొందరిని అదుపులో తీసుకొని రెండు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఉన్నత అధికారులు చెప్పకపోవడంపై బాన్సువాడ ఎక్సైజ్ కార్యాలయంలో అంతా గోప్యంగా సాగుతున్నట్లు కనిపిస్తోంది. కల్తీకల్లుకు సంబంధం ఉన్న కొందరు హైదరాబాదులో పైరవీలు చేస్తున్నట్లు తెలిసింది. హైదరాబాదులో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడి ద్వారా ఎక్సైజ్ శాఖలో ఉన్న ఓ అధికారి చేత పైరవీలు సాగిస్తున్నట్టు చర్చలు వినిపిస్తు న్నాయి. కేసును నిర్వీర్యం చేసేందుకు పన్నాగాలు సాగుతు న్నట్లు సమాచారం. కల్తీకల్లు కేసులో సెక్షన్లు తగ్గించి కేసు చేస్తున్నట్లు సమాచారం. వడ్డించేటోడు మనోడు అయితే ఏ మూలకు కూర్చున్న వస్తుందని సామెతకు నిదర్శనంగా కల్తీకల్లుదారులకు ఎక్సైజ్ శాఖ లో పనిచేస్తున్న కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కల్తీ కల్లుకు కేరాఫ్‌గా నిలిచిన నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామాల్లో ఉన్న ముస్తేదారులపై ఇలాంటి చర్యలు తీసుకున్నారు, ఏఏ సెక్షన్ పెట్టి కేసు నమోదు చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


దుర్కిలో కల్లు విక్రయదారుడు పరారీలో ఉండటంతో ఆయన భార్యను అదుపులోకి తీసుకునేందుకు అంగన్‌వాడీ సెంటర్‌కు వెళ్తున్న ఎక్సైజ్ పోలీసులు


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

రగిలే నిప్పుకణం కామ్రేడ్ జార్జ్‌రెడ్డి

- 53వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పిడిఎస్‌యూ విద్యార్థి సంఘం వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53వ వర్ధంతి సభలను ఈనెల 10 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్టు పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్నరపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో జిజి కళాశాల ముందు జార్జ్ రెడ్డి 53 వర్ధంతి పోస్టర్స్ ఆవిష్కరించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ జార్జ్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులపై జరుగుతున్న ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ దాడులకు వ్యతిరేకంగా , విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేశారని, జార్జ్ సమాజాన్ని అధ్యయం చేశారని, యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ అందుకున్న విద్యార్థి నాయకుడు జార్జ్ రెడ్డి అని అన్నారు.

నేడు విద్యారంగంలో మనువాద భావజాలాన్ని ప్రవేశపెడుతున్నారని, విద్యార్థుల మెదళ్లను కలుషితం చేసే పాఠ్యాంశాలను విద్యలో ప్రవేశపెడుతు న్నారని, విద్యా కాషాయకరణ వ్యతిరేకంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జార్జ్ రెడ్డి పోరాట స్ఫూర్తితో పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పి డి ఎస్ యూ నాయకులు మనోజ్,సాయి కిరణ్, ఆకాష్, రాజేష్, రాజు, సాయికుమార్, వరప్రసాద్, శ్రీకాంత్, నగేష్, కార్తీక్, నికిల్, మనోహర్, అరుణ్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత


ఇసుక ట్రాక్టర్ సీజ్

నవతెలంగాణ-మోర్తాడ్

మండలం గాండ్లపెట్ పెద్దవాక నుండి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్లు పట్టుకొని తహసిల్దార్ కార్యాలయం తరలించినట్లు ఆర్ఐ రంజిత్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వేల్పూర్ మండలం నుండి అనుమతులు పొంది గాండ్లపేట శివారు నుండి తరలిస్తున్నట్లు తెలిపారు. వేల్పూర్ మండలం తహసిల్దార్ కార్యాలయం నుండి అనుమతి పత్రాన్ని సమర్పించడంతో పట్టుకున్న వాహనాన్ని వదిలేసినట్లు తెలిపారు. పెదవాగు సరిహద్దు పరిశీలించి ఆ ఇసుక వాహనాన్ని వదిలేసినట్లు తెలిపారు.

సామాజిక ఆర్థిక సర్వే


సర్వే చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల, నిజామాబాద్ ఎన్ఎస్ఎస్ విభాగం-5 విద్యార్థులు వారం రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం గ్రామంలో ఇంటింటి సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో 120 కుటుంబాలు పాల్గొని తమ వివరాలను తెలియజేశారు. విద్యార్థులు ప్రజల సామాజిక ఆర్థిక పరిస్థితుల గురించి, ప్రభుత్వ పథకాల నిర్వహణ గురించి, తాగునీటి సౌకర్యాల గురించి, ఆరోగ్య రక్షణ గురించి, అక్షరాస్యత మొదలైన అంశాల ప్రాతిపదికన సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి యం.దస్తప్ప, గ్రామ అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

సన్న బియ్యం పంపిణీ హర్షణీయం

- తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మారా గంగారెడ్డి


అంకాపూర్‌లో బోయరాధిక ఇంట్లో భోజనం చేస్తున్న మారగంగారెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వం నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం హర్షనీయమని తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫైడ్ చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. మండలంలోని అంకాపూర్ గ్రామంలో బుధవారం ప్రభుత్వం ద్వారా సన్న బియ్యం పొందిన బోయ రాధిక ఇంట్లో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ శ్రీ మారచంద్రమోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత్ రావు, శృంగారం నరసయ్య, లావణ్య ఆరేపల్లి మోహన్, గోపాల్, సృజన్, సాయి, శ్రీకాంత్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ అందజేత



కలెక్టర్‌కు అంబులెన్స్ అందజేస్తున్న టోల్‌ప్లాజావారు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అథాంగ్ టోల్ ప్లాజా వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద నిజామాబాద్ జిల్లా మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ వారికి 30 లక్షల విలువ చేసే అంబులెన్సును కలెక్టర్ రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. అంబులెన్సు జిల్లా ప్రజలకి వినియోగించుకోవాలని డిఎంఅండ్‌హెచ్‌వో కి తెలిపారు. మరిన్ని కంపెనీలు ముందుకు వచ్చి సి ఎస్ ఆర్ కింద ప్రజలకి ఉపయోగపడేలా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ , జిల్లా ఆరోగ్య శాఖా అధికారి రాజశ్రీ, జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి మధు, ఐరాడ్ మేనేజర్ వర్ష, టోల్ గేట్ మేనేజర్ అనిల్, వారి సిబ్బంది విరాజ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన అధికారులకు సన్మానం


అధికారిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూరు మండల అభివృద్ధి అధికారిగా గంగాధర్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అరవింద్‌కు బుధవారం బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్విరామ కృషి చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్, మాజి సర్పంచ్ క్లెం మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మర్కంటి లక్ష్మీ మల్లేష్, సొసైటీ చైర్మన్ తంబుర్ శ్రీనివాస్, మాజి ఉప సర్పంచ్ దుమ్మజి శ్రీనివాస్, మాజి చైర్మన్ నలిమెల మోహన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తొర్తి గ్రామంలో ఐకేపీ గ్రామ సంఘం ఆధ్వర్యంలో, కమ్మర్ పల్లి ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య చేతుల మీదుగా వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గ్రామీణ శాఖ మంత్రి సీతక్క ఐకేపీ గ్రామ సంఘాలకు వరి కొనుగోలు కేంద్రాలు అప్పగించారని అన్నారు. వరి కొనుగోలు కేంద్రాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు పెద్ద పీట వేస్తుందని, మహిళ సాధికారత అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి పాటుపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ల శివ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ కొరిపెల్లి లింగారెడ్డి, ఎమ్మార్వో విష్ణు వర్ధన్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపిఓ శివ చరణ్, ఏఓ వైష్ణవ్, ఏపీఎం శ్యామ్, సీసీ నవీన్, మండల సమాఖ్య సభ్యులు వసంత, దేవాయి, రష్మిత, లక్ష్మీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పేదలపై భారాలు.. పెద్దలకు రాయితీలా?

- సీపీఐ(ఎం), ఐద్వా, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో సిలిండర్‌తో నిరసనలు



కంఠేశ్వర్: ఐద్వా ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న మహిళలు



ఆర్మూర్ : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో..

నవతెలంగాణ-ఆర్మూర్/నిజామాబాద్ సిటీ/కంఠేశ్వర్

కేంద్రప్రభుత్వం పేదలపై భారాలు వేస్తూ పెద్దలకు రాయితీలు ఇస్తుందని సిపిఎం డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం సిలిండర్ పై పెంచిన 50 రూపాయలు ధరలు తగ్గించాలని బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిలిండర్‌తో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చమురు ధరలు తగ్గినప్పటికిని కేంద్ర ప్రభుత్వం పేదలపై భారాలు మోపుతుందని అన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పనులు లేక తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఉన్నప్పటికీ ఒకవైపు ప్రభుత్వం పేద ప్రజలు నిత్యం ఉపయోగించే గ్యాస్ సిలిండర్‌పై 50 రూపాయలు ఏకంగా పెంచి భారాలు వేయటం సిగ్గుచేటని అన్నారు. పేదలకు 2016లో ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇచ్చి కట్టెలపొయ్యి సమస్య తీర్చడానికి పిఎం ఉజ్వల పథకం అని చెప్పి గ్యాస్ సిలిండర్ ధర పెంచడం ఏంటని ప్రశ్నించారు.. పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 500 సిలిండర్ అని చెప్పినా సబ్సిడీ డబ్బులు ఖాతాలో జమ చేయడంలేదని అన్నారు. వెంటనే ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు టీ భూమన్న శర్మ కలీం ఓంకార్ పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

కంఠేశ్వర్: ప్రభుత్వాలు రోజురోజుకు ధరలు పెంచుతూ ప్రజల నడి విరుస్తున్నాయని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అన్నారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం నాగారం గోశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను దాదాపు 1100 వరకు పెంచి ఎలక్షన్ల సమయంలో 100 రూపాయలు తగ్గించి మళ్ళీ ఇప్పుడు 50 రూపాయలు పెంచడం సరికాదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నిత్యవసర ధరలను పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచుతూ నిరుపేదలపై భారాల మోపుతున్నారన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించకపోతే ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు శ్రీదేవి, రేఖ, లతా, సత్యశీల, విమల భాయ్, లక్ష్మి, రుక్కుంబాయి, కవిత, భూలక్ష్మి, శాంతాబాయి తదితరులు పాల్గొన్నారు.

పేదలపై భారాలు మోపడం సరికాదు : సీపీఐ

నిజామాబాద్ సిటీ: కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కోట్లాది రూపాయలు రుణమాఫీ చేస్తూ పేదలపై భారాలు మోపడం సరికాదని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిజామాబాద్ ధర్నా చౌక్‌లో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వ్యతిరేకిస్తూ, గ్యాస్ బండను మోస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రుణమాఫీ చేస్తూ పేదలు అనునిత్యం వాడుతున్నగ్యాస్‌పై 50 రూపాయలు పెట్రోల్, డీజిల్‌పై రెండు రూపాయలు పెంచడం అన్యాయమని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాకముందు కేవలం 400 రూపాయలు ఉన్న గ్యాస్ బండ ఇప్పుడు వెయ్యి రూపాయలకుపైగా ధర పెరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.భూమయ్య మాట్లాడుతూ పేదలకు గ్యాస్ సబ్సిడీ 45 రూపాయలు మాత్రమే వస్తుందని అన్నారు. ఇకనైనా పేద ప్రజలు వాడే వస్తువులపై భారాలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు వై రాజిరెడ్డి, కె రాజన్న, రాజేశ్వర్, హనుమాన్లు, రాందాస్, రఘురాం, రంజిత్, అంజలి, రమేష్ పాల్గొన్నారు.

ఆర్మూర్: వంట గ్యాస్ ,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను ప్రధాని మోడీ వంచించారని, పేదలపై పన్నులు సంపన్నులకు రాయితీలు నరేంద్ర మోడీ నయా వంచన పాలన అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ సంయుక్త మండల కార్యదర్శి, కిషన్. పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సత్యవ్వ విమర్శించారు. బుధవారం కేంద్రం ప్రభుత్వం పెంచిన చమురు ధరలు, వంట గ్యాస్ ధరలకు నిరసనగా పట్టణ కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలోప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా చమురు రేట్లు తగ్గిన పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతూ పెట్రోల్, వంట గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పట్టించుకోకుండా భారం వేయడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ పెంచిన ధరలను తాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏరియా పిఓడబ్ల్యూ అధ్యక్షురాలు. జి పద్మ. ఏరియా ప్రధాన కార్యదర్శి. లక్ష్మి. జ్యోతి. జిల్లా కమిటీ సభ్యురాలు అనురాధ. ఏఐయుకేఎస్. నాయకులు ఇఫ్తారి రమేష్, పివైఎల్. నాయకులు నరేష్, రవి, మమత, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు


కలెక్టర్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ లైబ్రరీ విభాగాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థిని, విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఇంటర్నెట్ సేవలతో కూడిన డిజిటల్ లైబ్రరీ కోసం కలెక్టర్ ప్రత్యేకంగా రూ. ఐదు లక్షల నిధులను సమకూర్చారు. ఈ నిధులతో ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన పది కంప్యూటర్లతో డిజిటల్ లైబ్రరీని నెలకొల్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న నిజామాబాద్ జిల్లాకు చెందిన యువతీ యువకులతో పాటు ఇతర జిల్లాల నుండి కూడా నగరానికి వచ్చి జిల్లా కేంద్ర గ్రంథాలయం సేవలను వినియోగించుకుంటున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వారికి డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోటీ పరీక్షలు, ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షల మెటీరియల్‌ను ఆన్లైన్ ద్వారా సేకరించుకునేందుకు డిజిటల్ లైబ్రరీ ద్వారా వీలు కలిగిందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అవసరమైన మరిన్ని బుక్స్, జర్నల్స్‌ను సమకూర్చడంతో పాటు డిజిటల్ లైబ్రరీలో అదనపు కంప్యూటర్లను ఏర్పాటు చేయిస్తామని అన్నారు. జిల్లా గ్రంథాలయంలో స్థలం సరిపోవడం లేదని, ఈ సమస్యను అధిగమించేందుకు తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పాత డీఈఓ కార్యాలయంలోని పలు గదులను రీడింగ్ రూమ్‌గా వినియోగించుకోవడం జరుగుతోందని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారి కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, తదితరులు చొరవ చూపి గత నెలలో మధ్యాహ్న భోజన సదుపాయం సమకూర్చడం అభినందనీయమని అన్నారు. జిల్లా గ్రంథాలయం సేవలను వినియోగించుకుని ఇటీవలే సుమారు 160 మంది వరకు యువతీ యువకులు పోటీ పరీక్షల్లో ప్రతిభను చాటి వివిధ శాఖలలో ప్రభుత్వ కొలువులు సాధించడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులోకి వచ్చినందున పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ మరింత మంది పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, యువతీ, యువకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డి, అధికారులు, సిబ్బంది రాజారెడ్డి, నరేష్ రెడ్డి, తారకం, రాజేశ్వర్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్


8వ డివిజన్‌లో పర్యటిస్తున్న ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

8 వ డివిజలోని లలితనగర్, సాయిరాం నగర్, సాయి నగర్ కాలనీలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యానారాయణ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత ప్రభుత్వం 10 ఏళ్ల నిర్లక్ష్యం కారణంగా ఇందూర్ నగరం సమస్యల వలయంగా మారిందన్నారు. ఇందూర్ అర్బన్ నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని డివిజన్లో సమస్యలను పరిశీలిస్తున్నామని, వాటిని త్వరలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎనిమిదో డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ సమస్య కీలకంగా ఉందని వర్షాకాలంలో స్టామ్ వాటర్, డ్రైనేజీ కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండ చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం రాకముందే బీటీ రోడ్స్, సీసీ రోడ్స్, లింక్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, డ్రైనేజీ కాలువల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని కమిషనర్‌కు సూచించారు. నగరంలో ఇప్పటికే డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో అమృత్ - 2 కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఎలక్ట్రిక్ స్తంబాలు, వీధి ద్విపాల కోరత ఉన్నందున అవసరం ఉన్న చోట వీలైనంత త్వరగా వాటిని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్ వాసులకు ఆహ్లాదకరమైన పార్క్, ఓపెన్ జిమ్‌తో కూడిన నిర్మాణం చేపట్టాలని సూచించారు. వీధుల్లో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని, చిన్న పిల్లలపై, వృద్ధులపై దాడులు జరుగుతున్నాయి అని స్థానికులు ఎమ్మెల్యేకి విన్నవించారు. ఎమ్మెల్యే స్పందించి వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ మురళి మోహన్ రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమీషనర్ జయకుమార్, ఏఈ భూమేష్, బిజెపి నాయకులు మఠం పవన్,నాగరాజు అంబాదాసు,బుస్సాపూర్ శంకర్, చంద్రశేఖర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సమీకృత రెసిడెన్షియల్ స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న యంగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా బుధవారం బోధన్ డివిజన్ లోని బెల్లాల్ ప్రాంతంలో గల 27 ఎకరాలు స్థలాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు సంబంధించిన సమీకృత రెసిడెన్షియల్ నిర్మాణానికి స్థలం పరిశీలించారు. కార్యక్రమంలో తెలంగాణ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి, సూపరింటెంట్ ఇంజనీర్ షఫీ మియా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగ శేషు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గరుదాస్ రవి పాల్గొని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మేనేజింగ్ డైరెక్టర్ని శాలువాతో సన్మానించారు.

శాంతినగర్‌లో ఆపరేషన్ చబుత్ర

నవతెలంగాణ కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ ప్రాంతంలో ఆపరేషన్ చబూతర్ నిర్వహించినట్లు ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ బుధవారం తెలిపారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా 25 వెహికల్స్ ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా అర్ధరాత్రి తిరుగుతూ అలాగే ఒక్కొక్క వెహికల్ మీద ముగ్గురు వెళ్తూ ఉంటే ఆ వాహనాలను సీజ్ చేసినట్లు నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలియజేశారు. రోడ్లపైన, గ్రౌండ్లో తిరుగుతున్న 25 మంది యువకులను పట్టుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ చేశారు. వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కి తరలించామన్నారు. సందర్భంగా నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ మాట్లాడుతూ.. ఇక మీదట ఎవరైనా రాత్రి 10:30 తర్వాత షాప్ ఓపెన్ చేసిన, అలాగే ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా వెహికల్స్ రోడ్డుపైన తిరిగిన అర్ధరాత్రి సమయంలో ఎవరైనా వ్యక్తులు రోడ్లపైన, గ్రౌండ్లో తిరుగుతూ అడ్డాలు వేసిన వారిపైన చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కావున నగరంలోని ప్రజలందరూ తూచా తప్పకుండా పోలీస్ నియమ నిబంధనలను పాటించాలన్నారు. లేనియెడల చట్ట ప్రకారంగా చర్యలు తీసుకొని జైలుకు పంపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మయ్య, గంగాధర్, నవీపేట్ మాక్లూరు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, క్యూఆర్టీ టీమ్స్ మొత్తం 50



సిధారెడ్డి సాహిత్యమంతా తెలంగాణ జీవితమే



నవతెలంగాణ-కంఠేశ్వర్

డాక్టర్ నందిని సిధారెడ్డి కవిత్వం రాసినా, కథలు రాసినా, సినిమా పాటలు రాసిన, సంగీత నృత్యరూపకాలు రాసినా వాటి నిండా తెలంగాణ జీవితం, తెలంగాణ సంస్కృతి, తెలంగాణ ప్రజల ఆత్మను ఆవిష్కరింప చేస్తాడని, ఇలా చేయగలిగిన కవి నిజమైన ప్రజాకవి అని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. మంగళవారం రాత్రి సిద్దిపేట ప్రెస్క్లబ్ లో జరిగిన డాక్టర్ నందిని సిద్ధారెడ్డి రాసిన బందారం కథలు కథా సంపుటి ఆవిష్కరణ సభలో ఆయన పాల్గొన్నారు. బందారం కథలు కథా సంపుటి లోని పాత్రలు తెలంగాణ గ్రామాల్లోచాలా చోట్ల కనిపిస్తాయని, తనకు నిజ జీవితంలో ఎదురైన మనుషుల స్వభావాలను, వాటి ద్వారా ఆనాటి తెలంగాణ జీవితాన్ని ఆయన తన కథల్లో అద్భుతంగా ఆవిష్కరించాడని వివరించారు. త్వరలో బందారం కథలు పుస్తక పరిచయ సభను నిజామాబాద్ తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నందిని సిధారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకరం, మెదక్ జిల్లా అధ్యక్షురాలు కవిత, మంజీరా రచయితల సంఘం అధ్యక్షుడు కల్వకోట రంగాచారి, ప్రముఖ పాత్రికేయులు కే శ్రీనివాస్, తైదల అంజయ్య, పొన్నాల బాలయ్య, సిద్ధంకి యాదగిరి పాల్గొన్నారు.

కోర్ట్ బార్‌అసోసియేషన్ అధ్యక్షులుగా రమేష్

నవతెలంగాణ-దోమకొండ

కామారెడ్డి కోర్ట్ బార్‌అసోసియేషన్ అధ్యక్షునిగా నందా రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమలగౌడ్ బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు న్యాయ సేవలు అందించే విధంగా తన వంతు కృషి చేస్తా అన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, సీతారాం మధు, న్యాయవాదులు, దేవరాజ్‌గౌడ్, రాజగోపాల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


కోర్ట్ బార్‌అసోసియేషన్ అధ్యక్షున్ని సన్మానించిన పలువురు

పొరపాట్లు లేకుండా నమోదు చేయాలి

- ఎంపీఓ సవితారెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

రేషన్ కార్డుల సర్వేలో పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఎంపీఓ సవితారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తాడ్వాయిలో చేపడుతున్న సర్వేను పరిశీలించారు. ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబ సభ్యుల వివరాలను పూర్తి గా సేకరించి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శి బాలయ్య కు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గంగారం,తదితరులు ఉన్నారు.


సర్వే చేపడుతున్న అధికారులు

హోరాహోరీగా కుస్తీ పోటీలు

- విజయం సాధించిన గోద్మేగావ్ గ్రామానికి చెందిన దత్తు

నవతెలంగాణ-పిట్లం

నియోజకవర్గ మల్లయోధులతోపాటు మహారాష్ట్ర మల్లయోధుల కుస్తీ పోటీలు హెూరాహెూరీగా సాగాయి. బుధవారం మండల కేంద్రం చిన్న కొడప్‌గల్ గ్రామంలోని శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి చిన్నారులకు 50 రూపాయలతో కుస్తీ పోటీలు ప్రారంభించారు. కుస్తీ పోటీలలో నువ్వ నేనా అన్న చందంగా కొనసాగాయి. ఈ పోటీల్లో మహారాష్ట్రలోని నాసిక్, లాతూర్ మల్లయోధులు, సంగారెడ్డి జిల్లాలోని సిర్గాపూర్, కంగ్టి, కల్హేర్, నియోజకవర్గంలోని బిచ్కుంద, డోంగ్లి, పెద్ద కొడప్‌గల్, పిట్లం, నిజాంసాగర్ మండలాల మల్లయోధులు పాల్గొన్నారు. ఫైనల్ కుస్తీకి గాను 5 తులాల వెండి కడియంను కుస్తీ పోటీల నిర్వాహకులు ప్రకటించారు. స్థానిక కుస్తీ మల్లయోధులు చిన్న కోడప్పుగల్ గ్రామానికి చెందిన మీసాల అశోక్ పై గోద్మేగావ్ గ్రామానికి చెందిన దత్తు విజయం సాధించి 5 తులాల వెండి కడియంను దక్కించుకున్నారు. వెండి కడియంను వెంకట్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో విండో చైర్మన్ నాగిరెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ చింతల సాయి రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకట్ రెడ్డి, గంగారెడ్డి, సాయినాథ్, అదిల్, కుమ్మరి పోశవ్వ, నార్మలి అంజయ్య, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.


కుస్తీ పోటీల్లో గెలుపొందిన దత్తుకు కడియం అందజేత

రాంపూర్ కుస్తీ పోటీల్లో..

మహిళా మల్లయోధుల హవా..

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలో రాంపూర్ గ్రామంలోని శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన కుస్తీ పోటీల్లో మహిళ మల్లయోధుల హవా కొనసాగింది. హైదరాబాద్ స్పోర్ట్స్ అథారిటీకి చెందిన ఆరుగురు మహిళ మల్లయోధులు కుస్తీ పోటీల్లో దిగడంతో వందలాదిమంది ఆసక్తితో కుస్తీ పోటీలను తిలకించారు. హైదరాబాద్ స్పోర్ట్స్ అథారిటీ చెందిన గీతా, మహబూబ్‌నగర్ ప్రియమణి, హైదరాబాద్ మౌనిక, నికిత, నిజామాబాద్ శిరీష, రంగారెడ్డి శిరీష అమ్మాయిలు, పురుషులతో కుస్తీ పట్టడంతో కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. ఎంతటి వారినైనా చిత్తు చేస్తూ ప్రతిభను కనపరచడంతో అమ్మాయిలను పలువురు అభినందించారు. కుస్తీ పోటీల్లో అమ్మాయిలు ఆకర్షణంగా నిలిచారు. వారి ప్రతిభను పలువు అభినందించారు. ఈ పోటీట్లో మహిళ మల్లయోధులు నగదు, వెండి గెలుచుకున్నారు. ఫైనల్‌లో నాందేడ్ సతీష్ 3 తులాల వెండి గెలుపొందారు. విజేతలకు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వెండి కడియాలు, నగదును అందజేశారు.


కుస్తీ పడుతున్న మహిళ మల్లయోధులు

గోశాల ఆవుల దొంగలపై నిఘా పెట్టండి

- ఎస్సైకి గోశాల కమిటీ ఫిర్యాదు



వినతి పత్రం అందజేస్తున్న గోశాల కమిటీ సభ్యులు

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ గోశాల ఆవులను అపహరణకు గురి అవుతున్నాయి. గోశాల ఆవుల దొంగతనాలపై పకడ్బందీ నిఘా పెట్టాలని గోశాల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎస్సై విజయ్ కొండాకు ఫిర్యాదు చేశారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో గోశాలకు చెందిన రెండు ఆవులను అపహరించుకొని వెళ్తున్న ఒక వ్యక్తిని పెట్రోలింగ్‌కు వెళ్లిన పోలీసులు పట్టుకున్నారు. అపార్నకు గురైన రెండు ఆవులను గోశాల కమిటీకి ఎస్సై విజయ్ కొండ అప్పగించారు.

జీపీ కార్మికుల సమస్య పరిష్కారానికి సమ్మె నోటీస్


వినతి పత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు

నవతెలంగాణ-ఎడపల్లి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్య పరిష్కారానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిఐటీయు జిల్లా నాయకులు జంగం గంగాధర్ ఆధ్వర్యంలో మండల పరిషత్ అధికారి మన్మోహన్ శాస్త్రికి సమ్మె నోటీసును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు గంగాధర్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులకు దీర్ఘకాలిక సమస్య పరిష్కారం చేయాలని, ఈనెల 19న రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తామని తెలిపారు. ప్రభుత్వానికి సమ్మె నోటీసు 26 మార్చ్ నెలలోనే ప్రభుత్వానికి, పంచాయతీరాజ్, కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి 9లోపు డిమాండ్లను ఒప్పందం చేసుకొని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వెంటనే జీవో నంబర్ 51 సవరణ చేసి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. నిరుపేద పారిశుధ్య కార్మికులకు ఇంటి నివాసం కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఇల్లు లేని వారికి ఇందిరమ్మ స్థలాలు ఇవ్వాలని, ఐదు లక్షలు పెట్టి ఇంటి నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు జోగ్గరి పద్మ, కార్యదర్శి కుంట సంతోష్, ప్రవీన్, శ్రీలక్ష్మి, లక్ష్మయ్య, సంజీవ్, గ్రామపంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

నవతెలంగాణ-గాంధారి



రోడ్డు ప్రమాదంలో యువతి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై ఆంజనేయులు వివరాల ప్రకారం.. మండలంలోని చిన్నగుట్ట తండాకు చెందిన బాదావత్ వసంతరావు, కూతురు అంజలి పూజ (22) పిజి విద్యార్థి, కేతవత్ మౌనిక, కేతవత్ శిల్ప, కేతావత్ రష్మిక, కేతావత్ శివకృష్ణ ఆల్టో కారులో మంగళవారం హైదరాబాద్‌లో షాపింగ్‌కి వెళ్లారు. షాపింగ్ అనంతరం హైదరాబాద్ నుంచి రాత్రి 10గంటలకు బయలుదేరి గాంధారికి వస్తున్నారు. గాంధారి శివారులో గుర్తుతెలియని జంతువు ఆకస్మాత్తుగా అడ్డురాగా డ్రైవింగ్ చేస్తున్న శివకృష్ణ బ్రేక్ వేయగానే కారు అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో అంజలి పూజకు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. మౌనికకు ఎడమ చేయికి, శిల్పకు తలకు దెబ్బలు తగిలిలాయి. వెంటనే అంజలి పూజను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స చేయిస్తుండగా బుధవారం మధ్యాహ్నం చనిపోయింది. అంజలి పూజ మృతి చెందడంతో తండ్రి శివకృష్ణపై ఫిర్యాదు చేసినట్టు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


లింగంపేట్: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పలువురు


నాగిరెడ్డిపేట్‌లో...

- ఏపీఎం శ్రీనివాస్

నవతెలంగాణ-లింగంపేట్/నాగిరెడ్డిపేట్

మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామ మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండలంలోని పరమల్ల, శెట్టిపల్లి, సంగారెడ్డి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి చక్కటి అవకాశమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. రైతుల పండించిన ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తరలించేలా మహిళా సంఘాలు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆసియా మోహిదు, తాజా మాజీ సర్పంచ్ అనిల్‌రెడ్డి, సీసీలు గంగరాజు, మన్సూర్ శ్రవణ్ కుమార్, గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : మండలంలోని మల్తుమ్మెధ ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. మండలంలోని మాల్ తుమ్మెద, గోలి లింగాల, లింగంపల్లి గ్రామాలలో ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నరసింహులు, డైరెక్టర్లు సిద్దయ్య, నరేష్, మాజీ చైర్మన్ రాజిరెడ్డి, రైతులు, సెక్రెటరీ సందీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

దత్తుకు బీసీ సంఘానికి సంబంధం లేదు

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం గంగాధర్

నవతెలంగాణ-కామారెడ్డి


మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం సభ్యులు

బీసీ సంఘంనికి వట్లంగారి దత్తుకు ఎలాంటి సంబంధం లేదని బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం గంగాధర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బాన్సువాడ మండల కేంద్రానికి చెందిన దత్తు అనే వ్యక్తి బీసీ సంఘం పేరుతో జిల్లాలోని పాఠశాలలు, కాలేజీలు, హాస్టల్ ఇతర సంస్థల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు తెలిసిందన్నారు. ఎక్కడైనా బీసీ సంఘం పెరు చెప్పి వసూళ్లకు పాల్పడితే తమకి సమాచారం ఇవ్వాలని, లేదా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాలని తెలిపారు. త్వరలోనే బాన్సువాడలో బీసీ విద్యార్థి, యువజన, సంక్షేమ సంఘాల కొత్త కమిటీలు వేస్తున్నామని, బీసీ నాయకులు ఎవరైన ఉంటే మమ్మల్ని సంప్రదించగలరని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డా.నాగరాజ్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, విద్యార్థి సంఘం అధ్యక్షులు నీల నాగరాజు, ప్రధాన కార్యదర్శి దయాకర్, ఉపాధ్యక్షులు నిశాంత్‌గౌడ్, సాయిలు, సంజీవ్, రమాకాంత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాస్ పథకానికి 471 దరఖాస్తులు

నవతెలంగాణ-ఆర్మూర్

రాజీవ్ యువ వికాస్ పథకం కింద ఆన్లైన్ ద్వారా 467, ఆఫ్లైన్ ద్వారా 4 మొత్తం 471 దరఖాస్తులు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 14 వరకు అర్హులైన అభ్యర్థులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బీసీ కార్పొరేషన్ కొరకు 333 దరఖాస్తులు, ఎస్సీ కార్పొరేషన్ కొరకు 84 దరఖాస్తులు, ఎస్టీ కార్పొరేషన్ కొరకు ఎనిమిది దరఖాస్తులు, ముస్లిం మైనార్టీ కొరకు 42 దరఖాస్తులు, క్రిస్టియన్ మైనార్టీ కొరకు రెండు దరఖాస్తులు, ఈబీసీ, ఈడబ్ల్యుఎస్ -02 దరఖాస్తులు మొత్తం ఇప్పటివరకు రాజీవ్ యువ వికాస్ పథకం కింద 467 ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు వచ్చాయని, ఆఫ్లైన్ ద్వారా నాలుగు దరఖాస్తులు వచ్చాయని ఆయన వెల్లడించారు. ఇందుకోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ కూడా ఏర్పాటు చేశామని ఆయన వెల్లడించారు. ఏప్రిల్ 14 చివరి తేదీ అయినందున యువతి యువకులు ఈ అవకాశని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బస్టాండ్‌ను సందర్శించిన డిఎం కరుణ శ్రీ


బస్టాండ్‌ను పరిశీలిస్తున్న డిఎం

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాన్ని కామారెడ్డి డిపో మేనేజర్ కరుణశ్రీ బుధవారం సందర్శించారు. బస్టాండ్‌లో నెలకొన్నటువంటి ప్రధాన సమస్యలను ప్రయాణికులకు అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలు పనిచేస్తున్నాయ అడిగి తెలుసుకున్నారు. ఎండలు తీవ్రం కావడంతో ప్రయాణికులకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. బస్సుల వలన ఇబ్బందులు, సమయ వేళల్లో మార్పులు, సమయానికి బస్సులు వస్తున్నాయా లేదా స్థానిక ప్రయాణికులు ఆమె అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళలో విద్యుత్ దీపాలు, ప్రయాణ ప్రాంగణంలో సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం గురించి పేర్కొన్నారు.

ఆలే నరేంద్ర వర్ధంతి వేడుకలు


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ఎంపీ ఆలే నరేంద్ర చిత్రపటానికి పూలమాలవేసి వర్ధంతి వేడుకల ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు బొల్లారం క్రాంతికుమార్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలో జన్మించి దేశ రాజకీయాలలో శాసించే వ్యక్తిగా ఆలే నరేంద్ర ప్రజల సమస్యల కోసం పోరాటలు చేసేవారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తు రాములు, సీనియర్ నాయకులు వడ్ల రామచంద్ర, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆంధ్యాల ఉదేశ్, మండల ప్రధాన కార్యదర్శులు విష్ణు సుభాష్, కిసాన్ మోర్చా, మండల అధ్యక్షులు రాజారం బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- అగ్రికల్చర్ విస్తరణ అధికారి రేణుక


పంటను పరిశీలిస్తున్న అగ్రికల్చర్ విస్తరణ అధికారి

నవతెలంగాణ-నిజాంసాగర్

వరి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అగ్రికల్చర్ విస్తరణ అధికారి రేణుక అన్నారు. బుధవారం మహ్మద్‌నగర్ మండలం గాలిపూర్ గ్రామంలోని వరి పంటలను ఆమే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరి పంటలో దోమపోటు ఉద్రతిని గమనించినట్టు తెలిపారు. దోమపోటు నివారణకు తగిన యాజమాన్య పద్ధతులు, బుప్రోఫెసిన్ 320 గ్రామ్స్,ఎకరానికి లేదా పైమెట్రోజైన్ 120 జీఎం, ఎకరానికి లేదా డైనోటెఫ్యూరాన్ 80గ్రామ్స్, ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి/కామారెడ్డి


కామారెడ్డి : రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు


తాడ్వాయి: ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

డా. భీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఏఐసీసీ, టీపీసీసీ, పిలుపులో భాగంగా నందివాడ, పల్లెగడ్డతాండలో చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, జక్కుల రాజిరెడ్డి, బండారు సంజీవ్, గైని శివాజీ, మేకల రాజు, సంతాజి సుధాకర్‌రావు, అఖిల్ రావు, మహిళా నాయకురాలు, జంగం మమత, డి.సంతోష్, శంకర్, గంగారెడ్డి, నరేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గర్గుల్ గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర..

కామారెడ్డి : మండలంలోని గర్గుల్ గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యన్నారు. అందులో భాగంగా జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో ప్రజలకు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నిమ్మ మోహన్ రెడ్డి, రవితేజ గౌడ్, కొలిమి భీమ్‌రెడ్డి, రాజాగౌడ్, భీమనిబాల రాజ్, శంకర్‌గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బడిబాట



నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు 'బడిబాట' నిర్వహించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు 2025-26 విద్యా సంవత్సరానికిగాను విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం కోసం ముందస్తు 'బడిబాట' కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనికేషి రఘు, ఉపాధ్యాయులు పాకృట్ల సాయిలు, కొత్తపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కబ్జానుండి విడిపించండి



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకోరులనుండి విడిపించాలని మాజీ కౌన్సిలర్ హాజీరా బేగం కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంతంలోగల న్యాక్ బిల్డింగ్ పక్కన ప్రభుత్వ స్థలాన్ని నాలుగువేల ప్రభుత్వ స్థలాన్ని కొందరు భూకబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్థలాన్ని కబ్జా చేస్తున్నారని బుధవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు మాజీ కౌన్సిలర్ హాజీరా బేగం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయానికి దగ్గర్లో ఉన్న న్యాక్ బిల్డింగ్ పక్కన ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేశారన్నారు. అక్కడ కాంపౌండ్ వాల్ కూడా నిర్మించారన్నారు. దానిపై విచారణ చేపట్టి స్థలం ఓచోట ఉంటే మరో సర్వే నెంబర్‌తో స్థలాన్ని కబ్జా చేశారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టి ఆ స్థలాన్ని ప్రభుత్వ కార్యకలాపాలకు ఉపయోగించుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం

నవతెలంగాణ-ఏర్గట్ల

వరంగల్ లో ఈ నెల 27 న జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బుధవారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం జరిగి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా సభను నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, నాయకులు పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, దేవుడు నర్సయ్య, బాలాజీ గౌడ్, జక్కు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన మాసుల గంగాధర్ కు వైద్య ఖర్చులకోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ. లక్ష ఎల్‌ఓసి పత్రాన్ని బుధవారం అందజేశారు. అనారోగ్యంతో వైద్యం కోసం ఆసుపత్రిలో చేరిన గంగాధర్‌కు వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని తెలపడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆశ్రయించారు. వారు ఈ విషయాన్ని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.లక్ష ఎల్‌ఓసి చెక్కును మంజూరు చేయించారు. ఆ ఎల్‌ఓసి చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో బాధితుని ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, నాయకులు వేముల గంగారెడ్డి, ఉట్నూరి ప్రదీప్, దూలూరి కిషన్ గౌడ్, పూజారి శేఖర్, అజ్మత్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసిలు అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్‌కు చెందిన బాధితునికి వైద్య ఖర్చులకోసం ఎల్‌ఓసిని రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అందజేశారు. వేల్పూర్‌లోని స్వగృహంలోని కార్యాలయంలో బాధితుల కుటుంబ సభ్యులకు ఆయన ఎల్‌ఓసి చెక్కులను అందించారు. మోర్తాడ్ మండలం షెట్పల్లి గ్రామానికి చెందిన బబ్బూరి నడిపి లింబన్న ఇటీవల యాక్సిడెంట్ కి గురై రెండు కాళ్ళు కోల్పోయాడు.నిమ్స్ లో కృత్రిమ కాలు ఏర్పాటు సర్జరీ కోసం రూ. లక్ష ఎల్‌ఓసి మంజూరు చేయించారు.

ఆర్థిక సహాయం చెక్కు అందజేత



ఆర్థికసాయం చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన నల్ల భాగ్యలక్ష్మికి ప్రభుత్వం నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం చెక్కును బుధవారం అందజేశారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న భాగ్యలక్ష్మి వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం నిమిత్తం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కృషితో ప్రభుత్వం భాగ్యలక్ష్మికి రూ.60వేల ఆర్థిక సహాయం చెక్కును మంజూరు చేసింది. ఆ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో నాయకులు లబ్ధిదారు ఇంటి వద్దకే వెళ్లి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊట్నూరి ప్రదీప్, వేముల గంగారెడ్డి, దూలూరి కిషన్ గౌడ్, అజ్మత్ హుస్సేన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడు అదృశ్యం



నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధుడు అదృశ్యమైనట్లు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆరిఫ్ బుధవారం తెలిపారు. ముసారం వెంకటేశ్వరరావు(75) నల్గొండ జిల్లాకు చెందిన ఆయన అల్జీమర్స్ (మతిమరుపు) వ్యాధి ఉందని అన్నారు. బుధవారం లహరి ఇంటర్నేషనల్‌లో ఎంగేజ్మెంట్ ఫంక్షన్‌కు హాజరై హెూటల్ ముందు ఒక బైక్ లిఫ్ట్ అడిగి వచ్చాడని తెలిపారు. ఆచూకీ తెలిసినవారు నిజామాబాద్ రూరల్ ఎస్సై8712659849, సౌత్ రూరల్ సిఐ 8712659847 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

పోషణపక్షంలో గృహ సందర్శన

నవతెలంగాణ-ఆర్మూర్

పోషణ పక్షం పోషణ అభియాన్ మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రెండవ రోజు బుధవారం పోషణ పక్షం రోజున ప్రత్యేకమైన గృహ సందర్శనాల కార్యక్రమం నిర్వహించినట్టు అంగన్వాడి టీచర్ తార తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రసవానంతరం వీలైనంత త్వరగా తల్లి పాలు ఇవ్వడం, మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు ఇవ్వడం ఆవశ్యకతపై అవగాహన, సలహా సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. మొదటి వెయ్యి రోజుల్లో పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించడానికి గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లుల సంరక్షకులతో సమావేశం నిర్వహించామని అన్నారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

పార్టీ ప్రతినిధుల సమావేశం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ భవనంలో నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

బడుగు బలహీన వర్గాల గుండెచప్పుడు రాజ్యాంగం

- జైబాపు, జైభీమ్, జై సంవిధాన్

పాదయాత్రలో కాంగ్రెస్ నాయకులు



పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- భీంగల్ రూరల్

మండలంలోని జాగిర్యాల్, మెండోరా, కుప్కాల్, బాబా పూర్, సుదర్శన్‌నగర్ తాండ, సంతోష్ నగర్ తండాలో బుధవారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. అంబేద్కర్‌కి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని, హక్కులను కాపాడుకోవడమే లక్ష్యంగా ఈ పాదయాత్రను చేస్తున్న తెలిపారు. పాదయాత్రలో భాగంగా కాంగ్రెస్ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. భారతదేశ రాజ్యాంగాన్ని ప్రపంచంలోనే గొప్పదిగా భావిస్తామని అన్నారు. దేశంలో కొన్ని శక్తులు రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నాయని, దేశాన్ని ముక్కలు చేసే దిశగా పయనిస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొదిరె స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శితో పాటు గ్రామ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలోని వాడవాడలో తిరుగుతూ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత బీజేపి పాలనలో రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా పరిపాలన చేస్తున్నారని ఆరోపించారు. ఉచిత కరెంటు, సబ్సిడీ సిలిండర్, ఫ్రీ బస్సు, మహిళలకు వడ్డీ లేని రుణాలు,రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం, మొదలగు పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం రేవంత్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్, కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జేజే నరసయ్య,మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, మల్లెల లక్ష్మణ్ బీసీ ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కోరాడి రాజు, అనంత్ రావు, గోపాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భోజ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ నాగేంద్రబాబు, బాల్కొండ నియోజకవర్గ యువజన అధ్యక్షులు చరణ్ గౌడ్ , భీంగల్ మండల మహిళా అధ్యక్షురాలు కల్పన, గంగామణి, రాజేశ్వర్ గౌడ్, మురళి, పల్లె శేఖర్, లింబాద్రి, రమేష్, కిసాన్, మిరాజ్, కలీం, కిస్టోడ బాబన్న,రాగుల మోహన్, పిట్ల శీను, సురేష్, సాగర్, కృష్ణ, కిషన్, గంగాధర్ నారాయణ బొర్రన్న, అప్పల రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

21 ప్యాకేజీ పనులు పూర్తిచేసి పంటలకు నీళ్లివ్వాలి

- రూ.1500 కోట్లు కేటాయిస్తే ప్రాజెక్ట్ పూర్తి : ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య



నవతెలంగాణ-డిచ్‌పల్లి

మధ్యలో ఆపివేసిన 21-ఎ ప్యాకేజీ పనులను పూర్తి చేసి పంట పొలాలకు ప్రభుత్వం నీరందించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూమయ్య మాట్లాడుతూ 21-ఎ ప్యాకేజీలో మండలంలోని మంచిప్ప నుండి సిరికొండ మండలం గాడ్కోల్ వరకు ఆయకట్టు స్థిరీకరణకోసం ప్రభుత్వం చేపట్టిన పనులు రెండేళ్ళుగా నిలిపి వేశారని అన్నారు. గడ్కోల్ సెగ్మెంట్లో మోపాల్, డిచ్ పల్లి, ఇందల్ వాయి, ధర్పల్లి, సిరికొండ మండల పరిధిలో 84, వేల 14 ఎకరాలకు సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం మంచిప్ప ప్రాజెక్ట్ నుండి 3.5 టిఎంసిలతో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో పూర్తి చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తి చేసి పంటలకు నీళ్ల అందించాలని డిమాండ్ చేశారు. 3000 కోట్లతో పనులు ప్రారంభించిన ఆనాటి ప్రభుత్వం ఇప్పటికే 1500 కోట్ల రూపాయలు ఖర్చు చేసి పైప్లైన్లను వేశారని, మరో 1500 కోట్ల నిధులు విడుదల చేస్తే ఈ పనులు పూర్తయ్యే అవకాశం ఉందని వారన్నారు. ప్రాజెక్టు ఎత్తు పెంచకుండా నిర్దేశిత ఆయకట్టుకు నీళ్ళు అందించే అవకాశం ఉన్నదని అన్నారు. వ్యక్తం చేశారు. ముందుగా నిర్వసితుల సమస్యను పరిష్కరించేందుకుగాను భూసేకరణ చట్టం 2013 ప్రకారం వారికి నివాసాలు, భూములు, అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గతేడాది జరిగిన అసెంబ్లీ సమావేశంలో సైతం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపాతి రెడ్డి మంచిప్ప ప్రాజెక్ట్ పనులు ప్రారంభించేందుకు 1500 కోట్ల రూపాయలు విడుదల చేయాలని కోరారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే తగినన్ని నిధులు కేటాయించి మధ్యలో ఆగిపోయిన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సహాయ కార్యదర్శి బి.దేవస్వామి, అగ్గు చిన్నయ్య, న్యూడెమోక్రసీ డిచ్పల్లి కార్యదర్శి జెపి గంగాధర్,బి బన్నీ, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- ఆలూరు సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని చైర్మన్ తంబూరు శ్రీనివాస్ అన్నారు. ఆలూరు మండలంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. రైతులు తగిన తేమ శాతంతో ధాన్యాన్ని మాత్రమే తీసుకురావాలని, దళారులను ఆశ్రయించకుండా నేరుగా కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. సన్నం వరికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ జీవన్, ఆలూరు కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కెర విజయ్, డైరెక్టర్లు కళ్లెం సాయిరెడ్డి, ప్రమోద్, బార్ల సంతోష్, సొసైటీ సెక్రటరీ తొర్తి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో కార్యదర్శి పాత్ర కీలకం



పంచాయతీ సెక్రెటరీని సన్మానిస్తున్న అధికారులు, మాజీసర్పంచ్, పంచాయతీ సిబ్బంది

నవతెలంగాణ-మోపాల్

మండలకేంద్రంలో రెండు సంవత్సరాలుగా పంచాయతీ సెక్రెటరీగా పనిచేసి ఇటీవల బదిలీలో భాగంగా మేడ్చల్ జిల్లా డబుల్‌పూర్ గ్రామానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ గ్రామ మాజీ ఉపసర్పంచ్ రవికుమార్, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది ఆయనకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమని, ఆయన రాష్ట్ర పంచాయతీ కార్యదర్శి అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నారన్నారు. ఏరోజు కూడా తన తన విధులకు ఆటంకం కలగకుండా హాజరవుతూ రాష్ట్ర పంచాయతీల కార్యదర్శులు హక్కుల గురించి పోరాడుతూ అనుక్షణం కృషి చేస్తూ ఉండేవారన్నారు. ఆయన చేసిన అభివృద్ధి ఎనలేనిదని తెలిపారు. మోపాల్ గ్రామపంచాయతీ చాలా పెద్ద గ్రామపంచాయతీ అని, ఎక్కడ కూడా చెట్లు పెంచడంలో, గ్రామంలో వీధిలైట్లు, నీటి సమస్యను పరిష్కరిస్తూ గ్రామస్తులతో మమేకమై గ్రామ బిడ్డగానే ఉంటూ గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటు పడేవాడని అన్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మోపాల్ గ్రామంతో తనకు విడదీయరానీ అనుబంధం ఉందని, నేను ఎక్కడ పనిచేసినా కూడా మోపాల్ గ్రామాన్ని మర్చిపోనని అన్నారు. బదిలీ అవ్వడం బాధగానే ఉందని ఆయన తెలిపారు. ఎక్కడ ఉద్యోగం చేసినా వీలు దొరికినప్పుడు ఈ గ్రామానికి వచ్చి ప్రజలతో మమేకమవుతామన్నని ఆయన తెలిపారు. ఎంపీడీవో రాముల నాయక్, సూపర్డెంట్ ప్రదీప్ ఆయనకు శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మద్దతు సుధన్ రెడ్డి పనిలో నిక్కచ్చిగా ఉంటాడని, ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గడని ఆయన పనితీరే నిదర్శనమని ఎంపీడీవో తెలిపారు.

వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం కృషి

- చైర్మన్ ఎరుకల నారాయణ



మాట్లాడుతున్న చైర్మన్ నారాయణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే సిజిఆర్ఎఫ్ కృషి చేస్తుందని చైర్మన్ ఎరుకల నారాయణ పేర్కొన్నారు. బుధవారం డిచ్పల్లి మండలంలోని బర్దిపూర్ సబ్ స్టేషన్ లో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. రైతులు విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎరుకల నారాయణ మాట్లాడుతూ సిజిఆర్ఎఫ్ పరిధిలో 8 జిల్లాలు ఉన్నాయని ప్రతి నెల ఒక సబ్ డివిజన్లో పరిష్కార వేదిక నిర్వహిస్తామన్నారు. విద్యుత్ కు సంబంధించి ఎనిమిది రకాల సమస్యల పరిష్కారానికి ఫోరం చర్యలు తీసుకుంటుందన్నారు. అధిక లోడు నాణ్యమైన విద్యుత్ బిల్లులలో హెచ్చుతగ్గులు లూజ్ లైన్స్ తదితర సమస్యలపై ఫిర్యాదు స్వీకరించి పరిష్కరిస్తామన్నారు. ఈ పరిష్కార వేదికను సబ్ డివిజన్లోని రైతులు వ్యాపారులు సాధారణ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి ఈ రమేష్, ఏడి బాలేష్ ,ఏఈలు రాజేందర్, శ్రీనివాస్, శంకర్, ప్రవీణ్, భాస్కర్ ,శర్వాణి, నాంపల్లి ,సీనియర్ లైన్ మెన్లు, లైన్ ఇన్స్పెక్టర్లు జేఎల్ఎంలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ, పీడనలు లేని

సమసమాజం కోసం పోరాడండి



నివాళులర్పిస్తున్న నాయకులు విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దోపిడీ, పీడనలు లేని సమసమాజం కోసం పోరాడాలని పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సాంఘిక విప్లవకారుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి, ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. డాక్టర్ కర్క గణేష్ ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జార్జ్ రెడ్డి ఫోటోలకు పూలదండలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు. ఈ సభకు ముఖ్య వక్తగా వచ్చిన పిడిఎస్యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సుధాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి, కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి ఏప్రిల్ 14నే కావడం విశేషమన్నారు. కామ్రేడ్ జార్జిరెడ్డి జీనా హైతో మర్నా సీఖో, కదం కదం ఫర్ లడ్నా సీఖో అనే రణనినాదాన్ని విద్యార్థి లోకానికి అందించి చైతన్య జ్వాలలు రగిలించాడని గుర్తుచేశారు. విద్యార్థుల హక్కులు, శాస్త్రీయ విద్యాసాధన, సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడారన్నారు. 1972 ఏప్రిల్ 14న మతోన్మాద గుండాలు కుట్రచేసి కామ్రేడ్ జార్జిరెడ్డిని హత్య చేశారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాంతం స్త్రీలు, దళితులు, మైనారిటీలు వెనుకబడిన తరగతుల ప్రజలపై జరుగుతున్న వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడాడన్నారు. కుల నిర్మూలన కొరకు కులాంతర వివాహాలు విరివిగా జరగాలని, ప్రభుత్వాలు కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని కోరారన్నారు. బీజేపీ ప్రభుత్వం సమాజంలో పెంచి పోషిస్తున్న అసమానతలకు వ్యతిరేకంగా, పాఠ్య పుస్తకాల్లో ప్రవేశపెడుతున్న అశాస్త్రీయ, మూఢత్వ, మతోన్మాద భావజాలాన్ని అడ్డుకునేందుకు విద్యార్థులంతా అంబేద్కర్, జార్జిరెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర నాయకులు సృజన్, పాలిటెక్నిక్ కాలేజీ నాయకులు శ్రీకాంత్, తరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

- ఐసిడిఎస్ మండల పర్యవేక్షకురాలు ఉషారాణి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

గర్భిణీలు తప్పకుండా ప్రతిరోజు అనుబంధ పోషకాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ మండల పర్యవేక్షకురాలు ఉషారాణి అన్నారు. బుధవారం వేల్పూర్ మండలంలోని రామన్నపేట గ్రామంలో ఐసిడిఎస్ భీంగల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పర్యవేక్షకురాలు ఉషారాణి మాట్లాడుతూ మహిళ గర్భం దాల్చిన నుండి బిడ్డకు రెండున్నర సంవత్సరాలు వచ్చే వరకు అయ్యే 1000 రోజులు గోల్డెన్ డేస్ అన్నారు. గర్భవతిగా ఉన్నప్పుడు, బిడ్డ పుట్టిన తర్వాత రెండున్నర సంవత్సరాల వరకు తీసుకోవాల్సిన అనుబంధ పోషకాహారం, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గర్భిణిగా, బిడ్డ పుట్టాక చేయించుకోవలసిన ఆరోగ్య పరీక్షలపై వివరించారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టాలన్నారు. ముర్రుపాల విశిష్టతను వివరించారు. బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. గర్భిణీలు రోజు తప్పకుండా అనుబంధ పోషకాహారం తీసుకోవడం చాలా అవసరం అన్నారు. ఈ సందర్భంగా పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా అధికంగా పోషకాలు లభించే ఆహార పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ఆయాలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | ఏప్రిల్ 10, 2025 | www.navatelangana.com

సెయింట్ పాల్ హై స్కూల్‌లో నృత్య తరగతులు



నవతెలంగాణ-ఆర్మూర్
పట్టణంలోని మామిడిపల్లి సెయింట్ పాల్ హైస్కూల్ నందు ఈనెల 21 నుండి మే 31 వరకు బాలికలకు వేసవి నృత్య తరగతులు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సిసిలియా పాల్ బుధవారం తెలిపారు. క్లాసికల్, వెస్ట్రన్, భరతనాట్యం, కూచిపూడి, హిప్ హప్, బాలీవుడ్ తదితర వాటిలో నైపుణ్యం కలిగిన వారితో నేర్పనున్నట్టు పేర్కొన్నారు. వివరాలకు ఈ స్కూల్‌కు వచ్చి సంప్రదించాలని తెలిపారు.

ఎల్‌ఓసి అందజేత



నవతెలంగాణ-మోర్తాడ్
మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన పత్రి సంయుక్త వైద్య ఖర్చుల నిమిత్తం 2 లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసిని బుధవారం అందజేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంయుక్త హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. వైద్య ఖర్చుల నిమిత్తం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2.50లక్షల రూపాయల ఎల్‌వోసి మంజూరుచేయించారు. ఈసందర్భంగా సునీల్ కుమార్ రెడ్డికి సంయుక్త కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వచ్చే ఐదేళ్లలో ఇల్లులేని వారు ఉండకూడదు

- అర్హులైన ప్రతి ఒక్కరికి డిజిటల్ రేషన్ కార్డులు ఇస్తాం
- వర్షం పడ్డ రంగు మారిన గింజలు కొనుగోలు చేస్తాం
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన రూరల్ ఎమ్మెల్యే


శంకుస్థాపన చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి


మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
వచ్చే ఐదేళ్లలో ఇల్లులేరని వారంటూ ఉండకూడదని నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పుప్పాలపల్లి, గన్య తాండ మాదాపూర్ సికింద్రపూర్, పడకల్, కేసుపల్లి, కలిగోట్, చింతలూరు, బాల్నగర్ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పుప్పాలపల్లి గ్రామంలో మహిళలు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే సమాధానం ఇస్తూ పుప్పాలపల్లి గ్రామంలో వచ్చే ఐదు సంవత్సరాలలో ఇల్లు లేరని వారు అంటూ ఉండరని మీ గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఆదేవిధంగా అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి డిజిటల్ రేషన్ కార్డులు అందిస్తామన్నారు. కొనుగోలు కేంద్రాలలో వర్షం పడ్డ రంగు మారిన ప్రతి గింజలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. పుప్పాలపల్లిలో 250 ఎంటి గోదాంకు భూమిపూజ చేశారు. ఆదేవిధంగా పడకల్ గ్రామంలో ఐజెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మాదాపూర్‌లో సిసి రోడ్డుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ డిసిసి బ్యాంక్ చైర్మన్ రమేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, అర్గుల్, బ్రాహ్మణపల్లి, కొలిప్యాక్ సింగిల్ విండోలా చైర్మన్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

- అనుమానాస్పద మృతిగా కేసు



నవతెలంగాణ-కంఠేశ్వర్
నగరంలోని రెండవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని అహ్మద్‌పుర కాలనీకి చెందిన షేక్ రఫత్ (45) తన ఇంటి వద్దనే మామిడి కాయలు కోసే కత్తితో పొడుచుకొని మంగళవారం ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. లేబర్ పని చేసే రఫత్ గతంలో పలు వివాదాల్లో తలదూర్చినట్టు తెలిసింది. ఈ మేరకు కుటుంబ సభ్యులు రెండో టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్య

నవతెలంగాణ-డిచ్‌పల్లి
కుటుంబ కలహాలతో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇందల్‌వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రయాన్‌పల్లిలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో మనోజ్ కుమార్ వివరాల ప్రకారం.. చంద్రయాన్‌పల్లి గ్రామానికి చెందిన తూర్పు రాజన్న (48) కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందినట్టు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమన్నారు. బుధవారం పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మర్చూరికి తరలించినట్టు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

ఆల్ఫోర్స్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి


వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఆల్ఫోర్స్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి అని ఏఐపిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ సింగ్ ఠాకూర్ అన్నారు. అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం (ఏఐపిఎస్యు) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఐఈఓకి ప్రభుత్వ నిబం ధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఆల్ ఫోర్స్ విద్యాసంస్థ పై చర్యలు తీసుకో వాలని బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్య క్షులు గోపాల్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. గత సంవత్సరం ఇతర బ్రాంచీ లలో వచ్చిన ర్యాంకులు నిజామాబాద్‌లో వచ్చినట్టు చూయిస్తూ విద్యా ర్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఆల్ఫోర్స్ విద్యా సంస్థ యజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టి ఆర్ ఫోర్స్ విద్యా సంస్థ గుర్తిం పును రద్దు చేయాలని అన్నారు. ఇప్పుడు ముందస్తుగా అడ్మిషన్లు తీసు కుంటే ప్రత్యేక మైన డిస్కౌంట్లు ఇస్తామంటూ విద్యార్థుల ఆధార్ కార్డు తీసు కొని అడ్మిషన్లు అంటూ తరువాత ఆన్లైన్లో ఎంటర్ చేసి తమ కాలేజీలోనే అడ్మిషన్లు తీసుకునే రకంగా మోసపూరితంగా వ్యవహరిస్తున్న ఆల్ఫోర్స్ స్టాఫ్ పై కూడా చ ర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో యశ్వంత్, కిరణ్ పాల్గొన్నారు.

మరో ఇద్దరు వ్యాపారులకు జైలు

నవతెలంగాణ-కంఠేశ్వర్
నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో సమయం దాటి వ్యాపార కార్యకలాపాలు కొనసాగించిన ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష పడిందని ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి బుధవారం తెలిపారు ఈనెల 8వ తేదీ రాత్రి వ్యాపార సమయం దాటిన తర్వాత కూడా తమ వ్యాపార కార్యకలాపాలు కొనసాగించిన ఇద్దరు వ్యక్తులు షాగౌస్ హోటల్ యజమాని, షేక్ గౌస్ పాషా, ఖురేషి హోటల్ యజమాని, అన్సార్ హుస్సేన్‌ను బుధవారం రెండవ క్లాస్ జడ్జి ముందు హాజరు పరచగా ఒకరోజు జైలు శిక్ష విధించారని తెలిపారు.

మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి
ఐకెపి మహిళా సంఘాల ద్వారా నేలకోల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్ అన్నారు. బుధవారం ఐకెపి మహిళా సంఘాల అధ్వర్యంలో ఇందల్‌వాయి మండలంలోని కొత్త కోరుట్ల, గండి తండ, యెల్లరెడ్డిపల్లి, వెంగళ్‌పాడ్ తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ వెంకట్రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంత్ రావు, ఎపిఎం సూవర్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులను ఆదుకోవాలనే కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ టి.సుధాకర్, మాజీ ఎంపిటిసి టి.బాబురావు, కోర్సు మోహన్, పులి శ్రీనివాస్, సిసి ఉదయ్‌కుమార్, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక పద్ధతిలో అధిక దిగుబడి

- పసుపు రైతు ఉట్నూర్ సుభాష్‌కు సన్మానం



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
వేల్పూర్ మండలంలోని లక్కోరా గ్రామంలో అత్యాధునిక పద్ధతిలో అతి తక్కువ విస్తీర్ణంలో అధిక దిగుబడిని సాధించిన రైతు ఉట్నూర్ సుభాష్ వివిధ పార్టీల నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. పిఆర్‌టియు వేల్పూర్ మండల ప్రధాన కార్యదర్శి సివి నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు చాదల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బైరి సంపత్, అడువల చిన్నారెడ్డి ఘనంగా రైతును సన్మానించారు. ఈ సందర్భంగా రైతు సుభాష్ మాట్లాడుతూ.. తాను అధిక దిగుబడి ఇచ్చే పసుపు వంగడాలను ఉపయోగించానని, రసాయనిక ఎరువులను కూడా అతి తక్కువగా వాడడం జరిగిందని తెలిపారు. పామాయిల్ చెట్ల మధ్యలో అంతర్ పంటగా పసుపును వేసి చౌక నేలలో అధిక దిగుబడిని సాధించడం జరిగిందన్నారు. కేవలం ప్రత్యేక శ్రద్ధతో సాగు చేయడం వల్లనే ఇది సాధ్యపడిందని తెలిపారు. తన పసుపు క్షేత్రాన్ని ఈ మధ్యనే జాతీయ పసుపు బోర్డు అధ్యక్షులు పల్లె గంగారెడ్డి సందర్శించి పంట తీరును, దిగుబడిని చూసి అభినందించినట్టు తెలిపారు. ఇతర గ్రామాల పసుపు రైతులు కూడా సుభాష్‌ను ఆదర్శంగా తీసుకొని పసుపు దిగుబడిని పెంచుకోవాలని పల్లె గంగారెడ్డి, మనోహరాబాద్ మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి పేర్కొన్నట్టు తెలిపారు. కార్యక్రమంలో లక్కోరా రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



రైతు సుభాష్‌ను సన్మానించిన పలువురు

ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి
తెలంగాణ యూనివర్సిటీలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద యూనివర్సిటీ అధ్యక్షులు సాగర్ నాయక్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ మామిడాల ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ యూనివర్సిటీలో విద్యా రంగ సమస్యల పరిష్కారంలో ఎన్ఎస్‌యూఐ ముందుంటుందని అన్నారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించాలంటే విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. యూనివర్సిటీ అధ్యక్షులు బానోత్ సాగర్ నాయక్ మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా అనే విద్యార్థి సంఘాన్ని స్థాపించారన్నారు. ఈ విద్యార్థి సంఘం ముఖ్య ఉద్దేశం సామాజిక న్యాయం, ప్రజాస్వామిక విలువలను పరిరక్షించడమని అన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణా చక్రవర్తి, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ పున్నయ్య, ప్రొఫెసర్ సంపత్, ప్రొఫెసర్ మహేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ మహేష్ ,శివ ప్రసాద్, జనరల్ సెక్రటరీ నవీన్, జనార్ధన్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితునికి ఎల్‌ఓసీ అందజేత



నవతెలంగాణ-ఏర్గట్ల
మండలకేంద్రానికి చెందిన కల్లెడ దినేష్ అతి చిన్న వయసులో బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ.. నిమ్స్ హాస్పిటల్‌లో చేరారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన చికిత్సకోసం లక్ష 50 వేల రూపాయల ఎల్‌ఓసీ మంజూరు చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు రుణపడి ఉంటామని తెలిపారు.

రథోత్సవాలకు పలువురికి ఆహ్వానం


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-మద్నూర్
మే 12, 13, రెండు రోజులపాటు జరిగే శ్రీ లక్ష్మీ నారాయణ రథోత్సవాల జాతరకు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను ఆహ్వానించేందుకు బుధవారం జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీపాటిల్‌ను శ్రీ లక్ష్మీ నారాయణ ఆలయ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు కలిశారు. రథోత్సవాలకు రాజాసింగ్‌ను రప్పించేందుకు మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఆయనతో మాట్లాడారు. పెద్ద ఎత్తున రథం ఊరేగింపు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. కుస్తీ పోటీలు ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహిస్తారు. రాజాసింగును 13వ తేదీన ఉత్సవాలకు హాజరుకావాలని కోరినట్ట తెలిపారు. కచ్చితంగా ఉత్సవాలకు రాజాసింగ్ హాజరు అవ్వడానికి ముమ్మర ప్రయత్నాలతో తీసుక వస్తానని బిబి పాటిల్‌ను కలిసిన ఆలయ కమిటీ సభ్యులకు బిజెపి నాయకులకు హామీ ఇచ్చారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సయ్య

ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భీంగల్ రూరల్
ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని, మండల గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య కోరారు. మున్సిపాలిటీ, భీంగల్ మండల పరిధిలోని గ్రామాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో బుధవారం మండల కేంద్రంలో సన్నాక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 27న వరంగల్లో నిర్వహిస్తున్న రజతోత్సవ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భీంగల్ మండలం, పట్టణం నుండి 700 మంది నాయకులు, కార్యకర్తలను తరలించాలని అన్నారు. మున్సిపాలిటీ, మండలంలో గ్రామాల వారిగా గులాబీ జెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేష్, మాజీ జెడ్పిటిసి చౌటుపల్లి రవి, మాజీ జడ్పి కోఆప్షన్ ఎంఏ మోయిజ్, సొసైటీ చైర్మన్ శివసారి నర్సయ్య ,శర్మ నాయక్, తూకాజీ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భగత్, కౌన్సిలర్లు బొదిరె నరసయ్య, మూత లింబాద్రి, మల్లెల ప్రసాద్, సతీష్ గౌడ్, లింగం నాయక్, ఎంఏ రజాక్, పర్సన్ నవీన్, తుమ్మ ముత్తెన్న, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

విద్యార్థులు డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్

నవతెలంగాణ-ఆర్మూర్
విద్యార్థులు డిజిటల్ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని మండలంలోని పి ప్రీ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ అన్నారు. బుధవారం మండలంలోని సుర్బిరియల్, పతేపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి డిజిటల్ లిటరసీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పైలట్ ప్రాజెక్టులలో ఎంపికైనందున అక్కడ విద్యార్థుల డిజిటల్ ఆసక్తులను పరిశీలించారు. గణితం నేర్చుకోవడంలోనూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగాన్ని విద్యార్థులకు వివరించారు. డిజిటల్ విద్య పట్ల విద్యార్థులు చూపుతున్న ఆసక్తిని గమనించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రవీందర్, నరేష్, వినోద్ ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.